



మొన్న రైల్లో విజయవాడ వెళ్తున్నా. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వుడు సీటు దొరక్క ఈస్ట్‌కోస్ట్ బోగీలో ఎక్కి కూచున్నాను.

నాకు ఎదురుగా ఓ భర్త, భార్య, వాళ్ళ బాబ్బాయ్ కూచున్నారు. ఆ పిల్లడికి పదమూడు సంవత్సరాలుండొచ్చు. వాళ్ళు కాజీపేటలో ఎక్కారు.

ట్రైన్ కదిలింది మొదలూ ఆవిడ పిల్లడికి ట్రయినింగ్ ఇస్తూంది.

"ఒరేయ్! రవీ! టికెట్ ఎవరైనా చెక్‌చేయడానికి వచ్చి నీ వయసెంత అని అడుగుతే "పదకొండేళ్ళు" అనిచెప్పాలి. తెలిసిందా?"

"అబద్ధం ఆడకూడదని నువ్వేగా చెప్పావ్. నాకు పదమూడేళ్ళు కదా?"

"నోర్మూసుకొని నే చెప్పినట్లుగా చెప్పు."


కంపార్ట్‌మెంట్‌లో ఉన్న అందరికీ అదోలా అనిపించింది ఆ సంభాషణ. అతనూ, ఆవిడా బాగా ఉన్నవాళ్ళలాగే కన్పిస్తున్నారు. ఈడొచ్చిన పిల్లడికి అర టిక్కెట్ కొని మిగల్చవలసిన అవసరం లేనివాళ్ళుగా మాకందరికీ అన్పించింది.

అతన్ని చూస్తే ఎం తో చదువుకున్న వాడిలా సుమారు వెయ్యిరూపాయల జీతం పుచ్చుకునేఉద్యోగస్థుడిలాగా కన్పించాడు. ఆవిడకూడా కనీసం S.S.C.కి తక్కువ చదివినట్లు కన్పించదు. అర టికెట్ ఎగ్గొట్టేటప్పుడు అతనైనా అభ్యంతరం

# "$\frac{1}{2}+\frac{1}{2}=1+10$"

పప్పు వెంకట రామచంద్ర - శర్మ





## పరిచయం

జననం : 15-3-1946 శ్రీకాకుళం జిల్లాలో. విద్యాభ్యాసం : బి. ఎస్‌సి. (వ్యవసాయం): వృత్తి : సేల్స్ సూపర్‌వైజర్, సీబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్: నివాసం : ఉద్యోగ రీత్యా వరంగల్. వివాహమయింది. ఒక అబ్బాయ్, ఇద్దరమ్మాయిలు.

ఇది నా మొదటి కథ. పదేళ్ళనుంచీ వ్రాసిన కథలు స్నేహితులవరకే చదివి విన్పిస్తున్నా. ప్రచురణకు పంపిన కథ ఇది మాత్రమే.

శ్రీశ్రీ, రా. వి. శాస్త్రి, గొల్లపూడి, ఎర్రంశెట్టి శాయి, యండమూరి వీరేంద్రనాథ్ అభిమాన రచయితలు.

మనిషి బలహీనతలమీద కథలు రాయడం నాకో హాబీ.

—పి. వెంకట రామచంద్ర శర్మ

చెప్పిఉంటే బాగుణ్ను అన్పిస్తుంది ఎవరికైనా.

మా ఊహ కన్పెట్టినట్లున్నా డతను. ఓసారి శ్రీమతిని చూసి :

"నీ ఆలోచనలు కొంచెం మార్చుకుంటే బాగుంటుంది. అనవసరంగా అన్ని విషయాల్లో జోక్యం చేసుకుంటావ్! టికెట్ కొనేది నేను. వాడా అపర సత్యహరిశ్చంద్రుడు. నిజంగా టి.టి.ఇ.వస్తే "నాకు పదమూడు సంవత్సరాలు" అని బల్లగుద్ది చెప్తాడు— తర్వాత నీ చేత తన్నులుతిన్నా సరే! మనకి మిగిలింది ఆరురూపాయలు. దానివల్ల మనం బాగుపడేదేమీలేదు."

వాళ్ళంత ఫ్రాంక్‌గా అందరి ఎదుటా మాట్లాడుకోవడం నాకు నచ్చినా, వాళ్ళ అంతస్తుకి అది తగని పని అన్పించింది.

"మీరు నోరు మూస్తారా? లేదా? ఏది?

ఓ పది రూపాయలు ఎక్కువ సంపా దించండి తెలుస్తుంది. ఊఁ హూఁ... అది చేతకాదు. కావల్సినంత సంపాదించకా; సంపాదనలో మిగల్చకా ఎలా ఈదా లండీ ఈ సంసారం? వాడి మాట దేము డెరుగు. ముందు మీరు మౌనవ్రతం పాటిస్తే బాగుంటుంది." ఆవిడ బాగా ఇచ్చింది డోస్.

"అయినా ఏ టి.టి.ఇ. చెక్ చేసిదిలేదు. మనం టికెట్ కొని నష్టపోవడమేగాని"

* * *

ఖమ్మం దాటింది రైలు. ఎక్కణ్నుంచి ఊడిపడ్డాడో కాని టి.టి.ఇ.రానే వచ్చాడు. ఇక కథ రసవత్తరంగా ఉంటుందని మేమందరం నిరీక్షిస్తున్నాం. "ఖర్మంటే ఇదేనేమో? ఇన్నాళ్ళ ప్రయాణంలో టి.టి.ఇ. తగల్లేదు. ఇవాళే రావాలా యమ ధర్మరాజులా? ఎలాగైనా టి. టి ఇ.ని కన్విన్స్‌చేసి భర్తమీద విజయం సాధిం చాలి" అవి ఆవిడ ఆలోచనలు.

"టికెట్. టికెట్" టి.టి.ఇ. గారి అల వాటైన నోరూ, చెయ్యి, పెన్నూ వాటి పని అవి చేసుకుంటున్నాయి. కళ్ళు మాత్రం 'కేసుల' కోసం గాలిస్తున్నాయి.

"ఒరేయ్ రవీ- ఓసారి టాయ్‌లెట్‌లోకి వెళ్ళు" మెల్లిగా పిల్లాడి చెవిలో చెప్పింది.

"ఇప్పుడెందుకే?"

"ఉష్ వెళ్ళమంటున్నాను" కసిరింది.

"నే వెళ్ళనే."

"సరే. ఇందాక దోశ కావాలన్నావుగా. ఆ చివరకి పోయి దోశలు తెస్తున్నాడేమో చూడు."

"నేను దోశ అడగందే?"

"సార్! టికెట్."

"అమ్మా! మీ టికెట్!"

బిత్తరపోయి, ఈ సమస్యనెలా పరిష్క రించాలా అని "ఏం జరగాలో జరుగు తుంది" అన్న మొండితనంతో టిక్కెట్లిచ్చాడతను.

"ఎవరెవరివండీ?"

"నేను, ఆవిడ, ఆ పిల్లాడు"

"అదేంటి ఛైల్డ్ టికెట్ తీశారు?"

"మావాడు చిన్నవాడే" ఆవిడందు కుంది.

"వయస్సెంత?"

చెప్పబోయేపిల్లాణ్ణి ఎర్రగా చూసి "పదేళ్ళు" అంది ధైర్యంగా.

"ఇతనికి పదమూడేళ్ళ పైనుంటాయ్" టి. టి. ఇ. అన్నాడు.

"ఏం? జబర్‌గా వుంటే వయస్సెక్కువా?"

"అమ్మా! వాదననవసరం. ఇతనికి ఫుల్ టికెట్ కొనాలి మీరు."

"చూడండి టి.టి.ఇ.గారూ.ఇతను మా పిల్లడు. అతని వయస్సుకు అథారిటీ మాది." కటువుగా చెప్పాడతను.

గర్వంగాచూసింది భర్తనోసారిఆవిడ.

"నా కనవసరం. గొడవచేయక ఇంకో అరటికెట్‌కి డబ్బు కట్టండి" రసీదు బుక్ ఓపెన్ చేశాడు టి. టి.ఇ.

"మీ పంతం మీదే లాగుందే?"

"నన్ను చెక్ చేసే వాళ్ళున్నారు. నా ఉద్యోగ ధర్మం ముఖ్యం."

"ఏమిటీ! ఐదు సంవత్సరాల పిల్లడికి కూడా మీరు నమ్మకపోతే ఇంకో అర టికెట్ కట్టవల్సిందేనా?" ఆవిడ.

"పేపర్ చదవరనుకుంటా. ప్రపం చంలో అతి పొడవైన వాళ్ళలో చాలా మందికి వయస్సు తక్కువ. మావాడూ ఖైటకలా కన్పిస్తాడేగాని...." అతని ప్రయత్నం.

"ముందు పదహారు రూపాయలు ఇలా యివ్వండి" టి.టి.ఇ.

"పదహారెంటండీ? అరటిక్కెట్ ఆరు రూపాయలే కదా?"

"అర టికెట్ ఆరు రూపాయలే. ఫైన్ పది రూపాయలు. తొందరగా ఇవ్వండి. ఇంకా చాలామందిని చెక్‌చేయాలి."

"ఒకటి మైనస్ హాఫ్ ఎంతండీ?"

"లెక్కల్లో ఐతే హాఫే!"

కాని రైల్వే లెక్కల్లో "$\frac{1}{2}+\frac{1}{2}=1+10$" చేసేదిలేక పదహారురూపాయలు ఇచ్చి రసీదు తీసుకున్నాడు. టి.టి.ఇ. దూరంగా వెళ్ళాక-

"ఏంటోయ్?— ఓ ఐడియా. నిన్ను ఆర్థిక మంత్రిని చేస్తే దేశం బాగుపడు తుందోయ్" శ్రీమతితో జోక్ చేశాడతను. మేమంతా నవ్వుకున్నాం.


# ఋణం లభించును

SATNA SYNDICATE BANKER

S.E. Regd No. 1509/STN/CE * M. L. Regd. No.23
Phone No. 3007 * Grams: "SYNDICATE"

**Regd. with Govt. of India and No. assigned as A/31639**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా మా క్లయింట్స్

M/s. SATNA SYNDICATE BANKER
Muktiyarganj: SATNA - 485 001 (M. P.)

బ్యాంకర్స్ వ్యాపారం చేయుచు ఎటువంటి తనఖాలు, తాకట్టులు, ఆస్తులు గ్యారంటర్లు లేకుండా కూడ, భారత దేశ మంతట, చట్ట ప్రకారంగా ఋణములు యిచ్చుచున్నారు. ఋణములు: (i) టాక్సీ, ట్రక్కులు, ఆటో రిక్షాలు, బస్సులు, మోటార్ సైకిల్స్, స్కూటర్లు, పంపు సెట్లు, ట్రాక్టర్లు, పవర్ టిల్లర్సు, హార్వెస్టర్లు మొదలగునవి కొనుటకు (ii) వివాహములకు (iii) వ్యవసాయమునకు (iV) బావులను త్రవ్వుటకు (V) డైరీ, పౌల్ట్రీ, పిగ్గెరీ ఫారమ్‌లకు (Vi) ఇండస్ట్రీలకు (Vii) వ్యాపా రములకు (Viii) కంట్రాక్టర్ షిప్‌లకు (iX) ఇండ్లు, సినిమాహాల్స్ కట్టు టకు (X) ఫిల్మ్ ఇండస్ట్రీలకు (Xi) పెర్సనల్ లోన్లు మొదలగువానికి 10 సంవ త్సరములలో సులభ వాయిదాలలో తీర్చే పద్ధతులలో లభించును. అప్పు పొంద గోరువారు ఋణముల యొక్క విధానములను, నియమ—నిబంధనలను, లోన్ డాక్యుమెంట్స్ మరియు పూర్తి మార్గదర్శకము(గైడెన్స్)నకును, రు. 20/—లు మనియార్డరు ద్వారా మా క్లయింట్స్ M/s.SATNA SYNDICATE BANKER నకు పంపి పొందండి. నియమ— నిబంధనలు మీకు అనుకూలంగా లేనిచో, డాక్యుమెంట్లు వాడకుండా తిరిగి పంపినవారికి పై రుసుము వెంటనే వాపసు చేయబడును. (ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషు / హిందీలో మాత్రమే)

(Strictly Without Prejudice)

**S. S. PARIHAR**, Advocate (M. P. High Court) **SATNA.**
**B. S. BISEN**, Advocate (M. P. High Court) **SATNA.**